క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : భారత రాజ్యాంగ ప్రతులను ప్రతి పౌరుడికి ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం ధర్మసమాజ్ పార్టీ ప్రతినిధులు అదనపు కలెక్టర్ భాస్కర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాంబాబు, జగన్, గిరి, శ్రీను, రవి, శంకర్, వెంకన్న, సైదులు, ఎల్లయ్య, లింగయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న తోటల పరిశీలన

నకిరేకల్ : అకాల వర్షం, ఈదురు గాలులతో నష్టపోయిన నిమ్మ, మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కందాల ప్రమీల కోరారు. మండలంలోని మంగళపల్లిలో మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిమ్మ, మామిడి తోటలను పరిశీలించారు. రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, యనాల కృష్ణారెడ్డి, రాచకొండ వెంకట్‌గౌడ్, వెంకట్‌రంగారెడ్డి, లచ్చినర్సు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం



శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు ఏర్పాటుచేసిన వేసవి హాకీ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, మోర ధనుంజయ్, పున్న విష్ణు పాల్గొన్నారు.

'రెగ్యులరైజేషన్ రాజ్యాంగ విరుద్ధం'

చిట్యాల : కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు దూదిగామ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐతగోని సైదులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమోషన్లలో భాగంగా నలభై శాతం లెక్చరర్ పోస్టులను ప్రభుత్వ ఉపాధ్యాయులతో, యాభై శాతం డైరెక్ట్ విధానంలో భర్తీ చేయాల్సి ఉండగా.. ఆ విధానాన్ని ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా తారకరామన్

మర్రిగూడ : మర్రిగూడ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి కట్టంగూరుకు బదిలీపై వెళ్లారు.

'ఓపెన్' పరీక్షలకు 362 మంది గైర్హాజరు

రామగిరి(నల్లగొండ) : ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ బయాలజీ, ఎకనామిక్స్ పరీక్షకు 805 మందికిగాను 670 విద్యార్థులు హాజరయ్యారని, 137 మంది గైర్హాజరయ్యారని డీఈఓ భిక్షపతి తెలిపారు. టెన్త్ సాంఘిక శాస్త్రం పరీక్షకు 1426 మందికిగాను 1,199 హాజరయ్యారని.. 225 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒకరిని మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

కనగల్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.40 లక్షల వ్యయంతో తన సొంత ఖర్చులతో మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం పనులను మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంపీపీ కరీంపాషా, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పోలోజు వెంకటాచారి, మారయ్య, జగత్, గణేశ్, అభిమన్యు శ్రీనివాస్, మోహన్ తదితరులు ఉన్నారు.

గ్రామీణ కళలను ప్రోత్సహిద్దాం

మర్రిగూడ : గ్రామీణ కళ అయిన కోలాటాన్ని ప్రోత్సహించడం అవసరమని శివన్నగూడ గ్రామానికి చెందిన కంబాలపల్లి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన 32 మంది మహిళలకు 45 రోజులపాటు తన సొంత ఖర్చులతో శిక్షణ ఇప్పించారు. శిక్షణ పూర్తికావడంతో దీపిక రాజేశ్వర్‌రెడ్డి దంపతులను శిక్షణ పొందిన మహిళలు ఘనంగా సన్మానించారు.

జెడ్పీ చైర్మన్‌ను కలిసిన ఎంఈఓ

నల్లగొండ : నల్లగొండ మండల ఎంఈఓగా అదనపు బాధ్యతలు చేపట్టిన కత్తుల అరుంధతి మంగళవారం జెడ్పీచైర్మన్ బండా నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ కాంతమ్మ తదితరులు ఉన్నారు.

అసంపూర్తిగా అభివృద్ధి పనులు !

- పూర్తికాని డంపింగ్ యార్డు, వైకుంఠధామం, క్రీడా ప్రాంగణాలు
- నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

చిట్యాల : ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు కేటాయించినప్పటికీ వాటిని సద్వినియోగం చేయడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోతోంది. ఇందుకు ఉదాహరణ చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పంచాయతీలోని వైకుంఠధామం, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణాల నిర్మాణ పనులు. నిర్ణీత గడువులోపు పూర్తి కావాల్సిన ఈ నిర్మాణాలు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండిపోవడంతో ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

రికార్డుల్లో పూర్తయినా..

మండలంలోని వెలిమినేడు గ్రామంలో వైకుంఠధామం నిర్మాణ పనులను రెండున్నరేళ్ల క్రితం ప్రారంభించారు. దీని కోసం మొదటగా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పది లక్షల రూపాయలను కేటాయించింది. అనంతరం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా వైకుంఠధామం నిర్మాణాలను చేర్చి నిధులను పన్నెండు లక్షల అరవై వేల రూపాయలకు పెంచారు. వైకుంఠధామం నిర్మాణాన్ని గ్రామ పంచాయతీకి అప్పగించి పర్యవేక్షణ, నిధుల చెల్లింపు బాధ్యతలను పంచాయతీ రాజ్‌శాఖ అధికారులకు అప్పగించారు. వైకుంఠ ధామం నిర్మాణ పనులు సుమారు తొంభైశాతం పైగా పూర్తయ్యాయి. కొద్దిపాటు పనులు, రంగులు వేయకపోవడంతో వినియోగంలోకి రాలేదు. అయినప్పటికీ పంచాయతీరాజ్ శాఖ అధికారులు మాత్రం వైకుంఠధామం నిర్మాణం పూర్తయినట్లు రికార్డుల్లో నమోదు చేసి నిధులు మంజూరు చేశారు. కానీ క్షేత్రస్థాయిలో స్నానపు గదుల్లో కొంత పనులతోపాటు టైల్స్, కలర్స్ వేసే పనులు, పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో వైకుంఠధామంలో నిర్మించిన బర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో పిచ్చి చెట్లు పెరిగాయి. బాత్‌రూంలో నీటి నిల్వ కోసం వేసిన సింటెక్స్ ట్యాంకుకు నీళ్లు వెళ్లే పైపులు పగిలిపోయాయి. మూత్రశాలల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది.



వెలిమినేడులో కంపచెట్ల మధ్య వైకుంఠధామం



వెలిమినేడు వైకుంఠధామంలోని బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లో పెరిగిన పిచ్చిచెట్లు



వైకుంఠధామంలో అసంపూర్తిగా స్నానపు గదులు

క్రీడా ప్రాంగణంలో..

వెలిమినేడు గ్రామంలోని బీసీ కాలనీలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు స్థలం కేటాయించారు. క్రీడా ప్రాంగణం బోర్డు తయారు చేయించి పేరు రాయించారు. కానీ క్రీడాప్రాంగణ స్థలంలో ఎలాంటి క్రీడా పరికరాలను ఏర్పాటు చేయలేదు. దీంతో క్రీడా ప్రాంగణం బోర్డును ఓ మూలన పడవేశారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులపై, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

అసంపూర్తిగా డంపింగ్ యార్డు

స్వచ్ఛ భారత్‌మిషన్ కార్యక్రమంలో భాగంగా లక్షలాది రూపాయలతో గ్రామంలో చేపట్టిన డంపింగ్ యార్డు నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. నేటివరకు డంపింగ్ యార్డును వినియోగంలోకి తీసుకురాలేదు. డంపింగ్‌యార్డులో కొంతమేరకు ప్లాట్స్‌ఫామ్స్‌పై సీసీ వేయాల్సి ఉంది.

ప్రజల ఇబ్బందులను తొలగించాలి



వెలిమినేడు గ్రామంలో వైకుంఠధామంలో కొద్దిపాటి పనులు పూర్తికాక వినియోగంలోకి రావడం లేదు. అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామం పనులను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలి. సంబధిత శాఖ అధికారులు డంపింగ్ యార్డు నిర్మాణ పనులు, క్రీడాప్రాంగణంలో క్రీడా పరికరాలను ఏర్పాటు చేయాలి.

–దేశబోయిన స్వరూప, ఎంపీటీసీ, వెలిమినేడు

పనులు పూర్తి చేయిస్తాం

వెలిమినేడులో వైకుంఠధామం నిర్మాణం పూర్తయ్యింది. కొద్దిపాటి పనులు పూర్తికాక ప్రారంభం చేయలేదు. అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాల్సిందిగా ఆ గ్రామ సర్పంచ్‌కు సూచిస్తాం.

–శంకర్‌బాబు, పంచాయతీరాజ్ ఏఈ, చిట్యాల

భవిష్యత్ అవసరాల మేరకు రోడ్డు విస్తరణ

నకిరేకల్ : మున్సిపాలిటీలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా రోడ్డు మధ్యలో నుంచి 50 ఫీట్ల మేర రహదారి విస్తరణ చేపట్టామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. నకిరేకల్ పట్టణంలో రూ.26 కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. రోడ్లపైకి నిర్మించిన భవనాల తొలగింపు ప్రకియ త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి బీపీ పరీక్షలు చేయించుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, జెడ్పీటీసీ ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో మంగళవారం క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో కుంచం అలివేలుసైదులు, బండారు ప్రవీణ్‌కుమార్, కొమ్మనబోయిన శంకర్, జానయ్య, జాజుల శ్రీను, కాపర్తి ప్రసాద్, చెట్టుపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



నకిరేకల్‌లో రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. కళాశాల విద్యాశాఖ నిర్వహించిన జిగ్నాసా కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, రాజనీతి శాస్త్రం విభాగం అధిపతి జి. మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఎలక్షన్స్, పొలిటికల్ పార్టీలు అనే అంశంపై ఇటీవల జరిగిన మునుగోడు శాసన సభ ఎన్నికపై విద్యార్థులు కేస్ స్టడీ ప్రాజెక్టు వర్క్ నిర్వహించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి.శేఖర్, అధ్యాపక బృందం అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపక బృందం

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి



దీక్షలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

మునుగోడు : జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలనే డిమాండ్‌తో నెల్లికంటి సత్యం చేపట్టిన పాదయాత్ర మంగళవారం మండలంలోని చల్మెడ, కోతులారం, కిష్టాపురం, ఇప్పర్తి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కాళేశ్వరంపై ఉన్న ప్రేమ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అంజయ్య, కురిమిద్దె శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, బొల్గూరి నర్సింహ, గుర్జ రామచంద్రం, వెంకటేశ్వర్లు, చాపల శ్రీను పాల్గొన్నారు.

ఫార్మాని తరమికొడితేనే ప్రాణాలు మిగులుతాయి

ఫార్మా కంపెనీలను మునుగోడు ప్రాంతం నుంచి తరిమి కొడితేనే ప్రజల ప్రాణాలు మిగులుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం కొనసాగాయి. పాదయాత్రలో భాగంగా ఆ గ్రామానికి వెళ్లిన సీపీఐ నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం పునరాలోచించి ఫార్మా అనుమతులను వెంటను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, ఫార్మా వ్యతిరేక కమిటీ మండల కన్వీనర్ భీమనపల్లి సైదులు, పోగుల సుధాకర్ రెడ్డి, ఈదులకంటి కైలాస్ గౌడ్, ఆకుల అనిల్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

మునుగోడు : ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని నల్లగొండ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిశోర్ అన్నారు. మండలంలోని కోతులారం గ్రామంలో పునర్నిర్మించిన కేదారేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు మంగళవారం వారు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలతో ప్రజల్లో ఐక్యత పెరుగుతుందన్నారు. ఉత్సవాలకు హాజరైన ఇరువురు ఎమ్మెల్యేలను ఆలయ కమిటీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. బుధ, గురు వారాల్లో కూడా బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల పారిజాత, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, కిశోర్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

జెండా ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : మేడే వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్‌టీసీ కాలనీలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మల్లం మహేష్, శంకరయ్య, గుండాల నరేష్, కారంపూడి రాము, సునిత, మంజుల, నరేందర్, సైదులు, రవికుమార్, పద్మ, స్వరూప, నర్సింహారావు పాల్గొన్నారు.

కార్మికులకు సన్మానం

శాలిగౌరారం : మేడే సందర్భంగా మండలంలోని పలువురు కార్మికులను శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మండలకేంద్రంలో శాలువాలతో సన్మానించారు. లయన్స్ క్లబ్ జోనల్ ప్రతినిధులు ఎర్ర శంభులింగారెడ్డి, శాలిగౌరారం అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రతినిధులు చామల మహేందర్‌రెడ్డి, మారం వేణుగోపాల్‌రెడ్డి, వెంకటాచారి, వెంకటరామశర్మ, అంజనేయులు, అశోకాచారి, రామ్మూర్తి, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, భీష్మాచారి, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

మర్రిగూడ : గ్రామ ప్రజలంతా ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజాపేట తండా సర్పంచ్ నూన్సావత్ సక్కుబాయి బిచ్చానాయక్ అన్నారు. మంగళవారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు దీపక్, ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని పెర్కకొండారం, మాధారంకలాన్ గ్రామాల్లో కంటివెలుగు కేంద్రాలను మంగళవారం శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వి ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాచర్ల మైసమ్మ, జేరిపోతుల మంజుల, ఎంపీటీసీ నోముల జనార్దన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకన్న, ఉప సర్పంచ్ నూక జానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లెట్లపల్లి వీరయ్య, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

నార్కట్‌పల్లి : గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠకులు సభ్యత్వం తీసుకుని గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తన నిధుల నుంచి గ్రంథాలయంలో టాయిలెట్స్ నిర్మాణానికి లక్షా 50 వేల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీలు దుబ్బాక పావనిశ్రీధర్, పుల్లెంల ముత్తయ్య, సర్పంచులు అలుగుబెల్లి సత్తిరెడ్డి, కొత్త నర్సింహ, రాంరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి తదితరులున్నారు.

ఐదో రోజుకు చేరిన కార్యదర్శుల సమ్మె

చిట్యాల : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం ఐదోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు కళ్లకు నల్లటి రిబ్బన్‌లు కట్టుకుని నిరసన తెలిపారు. తాళ్లవెల్లెంల సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

కేతేపల్లి : మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం ఐదోరోజుకు చేరుకుంది. సమ్మెకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, పంచాయతీ కార్యదర్శులు పరమేష్, కృష్ణయ్య, నాగార్జున, హరీశ్, సంతోష్, ప్రవీణ్, సైదులు, రాంప్రసాద్, రాధిక, విజయ, నాగమణి పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు మంగళవారం సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సంఘీభావం తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పలువురు మహిళా పంచాయతీ కార్యదర్శులు తమ చంటి పిల్లలతో దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు కేసీఆర్ తాత మా మమ్మీకి ఉద్యోగ భద్రత కల్పించండి అని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్, వెంకటేష్, లింగస్వామి, సునిత, సరిత, శ్రీనివాస్, ప్రవీణ్, హిందు, స్వాతి, మణిపాల్ యాదవ్ పాల్గొన్నారు.

కంచుకట్ల సుభాష్ సంఘీభావం

మర్రిగూడ : తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, జేపీఎస్‌లు షాకీర్, మల్లేష్, లక్ష్మీ, శిరీష, నాగమణి, పద్మ, ఉమాదేవి, మౌనిక, రాకేష్, వెంకన్న, లింగస్వామి, బాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : ముగ్గులు వేసి నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

అంబేద్కర్ విగ్రహానికి వినతి

శాలిగౌరారం : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యదర్శులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు.

ముగ్గులు వేసి కార్యదర్శులు నిరసన

నకిరేకల్ : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నకిరేకల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఐదోరోజుకు చేరుకుంది. తమ విధులు, బాధ్యతలను ముగ్గుల రూపంలో వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరింది. సమ్మెకు మండలంలోని పలువురు సర్పంచ్‌లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబా, సయ్యద్, అజయ్‌కుమార్, సంధ్య, నజీరా, ఉత్తమ్, కిరణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 16వ రోజుకు చేరుకుంది. సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు సంఘీభావం తెలిపారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి, కార్యదర్శి గద్దపాటి నాగేష్, ఉపాధ్యక్షురాలు పి. సులోచన, వసంత, సాయికుమార్, సుజాత, జ్యోతి, శోభ ఉన్నారు.

నాంపల్లి : వీఓఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. పీఎస్ఎం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సైదాబేగం, ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మకోవెల ఆలయ వార్షికోత్సవం

నార్కట్‌పల్లి : పట్టణ శివారులోని శ్రీ అమ్మకోవెల ఆలయ 6వ వార్షిక బ్రహ్మోత్సవాలను భువనేశ్వర్ పీఠాధిపతి సత్యానంద స్వామిజీ ఆధ్వర్యంలో సుమన్ శర్మ, తేజ శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శాంతి హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ దేవరశెట్టి నారాయణ–రుక్మిణి దంపతులు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పూజా కార్యక్రమంలో చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులేటి రామలింగేశ్వరశర్మ, మురళీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీలు దుబ్బాక శ్రీధర్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ధర్నా

నాంపల్లి : మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద హమాలీల కొరత, లారీ డ్రైవర్లు బస్తాకు రెండు రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం రైతులు ధర్నా చేపట్టారు. వ్యవసాయ అధికారులు ఒకేసారి 70 మంది రైతులకు టోకెన్లు ఇవ్వడంతో హమాలీల కొరత ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నాంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద హమాలీలు రైతుల వద్ద వద్ద రూ.500 నుంచి రూ. 4వేల వరకు వసూలు చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఇచ్చిన టోకెన్ తీసుకుని రైతులు హమాలీల వద్దకు వెళితే కుప్పకు ఎంత ఇస్తారు, డబ్బులు ఇస్తేనే ముందు కాంటా వేస్తాం, లేకుండా వేరే రైతుల కుప్పలు కాంటా వేస్తామని పేర్కొంటున్నారు. అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో రైతులు చేసేది ఏమీలేక లేక హమాలీల చేతులు తడుపుతున్నారు. ఇదే అదనుగా లారీల డ్రైవర్లు 41 కేజీలు ఉన్న బస్తాకు రూ.2 చొప్పున ఇస్తేనే లోడ్ చేసుకుంటామని కొర్రీలు పెడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతులు వెంకటయ్య, రాములు, దశరథ, పార్వతమ్మ, భారతమ్మ, నర్సిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఆంజనేయులు కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకుని రైతులతో మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హమాలీలను హెచ్చరించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ప్రారంభానికి నోచుకోని కొనుగోలు కేంద్రం

- నెల రోజులుగా రైతుల ఎదురుచూపులు
- వర్షానికి తడిసి దెబ్బతిన్న ధాన్యం
- ఆందోళనలో అన్నదాతలు

శాలిగౌరారం : మండలంలోని ఆకారం గ్రామంలో నేటికి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కాకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం సుమారు 15 వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయి. గ్రామంలో నెల రోజుల క్రితం ప్రారంభమైన వరి కోతలు రెండు వారాల క్రితమే ముగిశాయి. ఈ నేపథ్యంలో రైతులు ప్రతి సంవత్సరం ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రాంతంలోనే ఈసారి కూడా ధాన్యం రాశులను నిల్వచేశారు. కానీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. వరుసగా మూడు రోజులపాటు కురిసిన వర్షాలకు ధాన్యం రాశులు తడిసిముద్దయ్యాయి. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించి ఉంటే వర్షానికి ధాన్యం దెబ్బతిని ఉండేదికాదని రైతులు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



ఆకారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం రాశులు

ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం

ఆకారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలంటూ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు మండలంలోని ఐకేపీ, పీఏసీఎస్ అధికారులకు విన్నవించారు. కానీ ఆయా శాఖల అధికారులు మాత్రం మాట దాటవేస్తూ వచ్చారు. గ్రామంలో కొన్నేళ్లుగా ఐకేపీ ఆధ్వర్యంలోనే కొనుగోళ్లు జరిగాయి. కానీ రెండేళ్లుగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో శాలిగౌరారం కేంద్రం తరఫున ధాన్యం కొనుగోళ్లు నిర్వహించారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా కొనుగోలు కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదు.

ఏపీఎం అడ్డుకున్నారు



ఆకారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏపీఎంకు అనేక మార్లు విన్నవించాం. పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో కూడా తెలిపాం. గ్రామంలో స్త్రీనిధి రుణ బకాయిలు ఉన్నాయని, రుణాలు చెల్లిస్తేనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఐకేపీ ఏపీఎం ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు కాకుండా అడ్డుకుంది. దీంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది.

–కందాల సమరంరెడ్డి, సర్పంచ్, ఆకారం

సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

మాడుగులపల్లి : పంచాయతీ తీర్మానం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్న మాడుగులపల్లి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పలువురు వార్డుసభ్యులు మంగళవారం జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. నాలుగు నెలలుగా గ్రామసభ నిర్వహించకుండా ఇష్టానుసారంగా తీర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. పాలకవర్గం అనుమతి లేకుండానే పంచాయతీ భవనం కూల్చారని, ఓ రైస్‌మిల్లుకు రెన్యువల్, కాంట్రాక్టర్ వ్యాపారాలకు అనుకూలంగా అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.



డీపీఓకు ఫిర్యాదు చేస్తున్న వార్డుసభ్యులు

మంజుబాబాకు సన్మానం

నల్లగొండ టౌన్ : ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన పట్టణంలోని జామా మసీద్ మాధవ నగర్ కాలనీకి చెందిన ఎండీ బిలాల్ మంజుబాబాను మంగళవారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, గాదె లింగస్వామి, యాదయ్య, కొండేటి నరేష్, కంబాలపల్లి శ్రీకాంత్, అద్దంకి రవీందర్, ఎరిగి బిక్షం, శంకర్, సిద్ధూ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.